ప్రజాశక్తి

గురువారం 4 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు





గుంటూరులో హాజరైన అంగన్‌వాడీలు, స్పృహ తప్పిన బాజిబి





కదం తొక్కిన అంగన్‌వాడీలు

- అడుగడుగునా పోలీసుల నిర్బంధం, ముందస్తు అరెస్ట్‌లు
- గుంటూరులో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన ఆందోళన
- స్పృహ కోల్పోయిన అంగన్‌వాడీలు
- బెదిరింపులకు భయపడం : అంగన్‌వాడీ నేతలు

నరసరావుపేట బైటాయింపులో అంగన్వాడీలు



ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం కలెక్టరేట్ల వద్ద బైటాయింపు గుంటూరులో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు అడుగడుగునా అంగన్‌వాడీలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కలెక్టరేట్ గేటు వద్ద పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాట్లు చేసి, వందల మంది పోలీసులు మోహరించారు. కలెక్టరేట్‌లో పనిచేసే ఉద్యోగుల గుర్తింపు కార్డులు తనిఖీలు చేసి లోపలికి పింపించారు. అయితే అంగన్‌వాడీలు వ్యూహాత్మకంగా వ్యవహరించి వేలాది మంది కలెక్టరేట్‌కు చేరుకొని రోడ్డుపై బైటాయించి రోజంతా నిరసన తెలిపారు. కాగా మంగళవారం రాత్రి నుండే సిఐటియు, అంగన్‌వాడీ నాయకులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఉదయం యూనియన్ జిల్లా, నగర కార్యదర్శులు దీప్తి మనోజ, టి.రాధను ఇంటి వద్దే అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్లకు తరలించారు. కలెక్టరేట్‌కు వెళ్లే దారుల్లో మెడికల్ క్లబ్, పట్టాభిపురం, మూడు బొమ్మల సెంటర్, నగరంపాలెం పలు చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి, అటుగా వెళ్లే మహిళలను విచారించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్‌లలోనూ తనిఖీలు చేశారు. అనుమానం వచ్చిన వారిని వాహనాల్లో నుండి బయటకు దించి అక్కడే ▶ 2లో

ఎంపి స్థానాలపై వైసిపి కసరత్తు

- శ్రీకృష్ణదేవరాయులుకు స్థాన చలనం?
- పల్నాడు జిల్లాలో ఒక ఎమ్మెల్యే పేరు పరిశీలన
- గుంటూరుకు అంబటి రాయుడు మొగ్గు
- బాపట్లకు డొక్కాను ఎంపిక చేసే అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, నర్సరావుపేట లోక్‌సభ స్థానాలపై వైసిపి అధిష్టానం కసరత్తు చేస్తోంది. గుంటూరుకు ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు పేరు ప్రచారంలో ఉండగా నర్సరావుపేటకు మరో అభ్యర్థిని అన్వేషిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం నర్సరావుపేట ఎంపి కృష్ణదేవరాయులును మరో నియోజకవర్గానికి పంపాలని యోచిస్తున్నారు. ఇందుకు ఆయన అంగీకరించడం లేదని తెలిసింది. శ్రీ కృష్ణదేవరాయులు కేంద్ర ప్రభుత్వం నుంచి పలు ప్రాజెక్టులకు అనుమతి పొందారు. ఈ ప్రాజెక్టుల న్నింటినీ పూర్తి చేయాలంటే తాను మరో సారి నర్సరావుపేట ఎంపిగా కొనసాగాలని ఆయన భావిస్తున్నారు. గుంటూరు ఎంపి లేదా ఎమ్మెల్యేగా పోటీ చేయాలని కృష్ణదేవరాయులుకు సిఎం జగన్ ఆఫర్ ఇచ్చారని ఇందుకు ఆయన అంగీకరించలేదని తెలిసింది. తాను పోటీ చేయడం అంటూ జరిగితే నర్సరావుపేటనుంచి చేస్తా..లేదంటే రాజకీయాల నుంచి తప్పుకుంటానని కృష్ణ దేవరాయులు చెప్పినట్టు సమాచారం. వైసిపిలో మారుతున్న సమీకరణల నేపథ్యంలో పల్నాడుజిల్లాలోని ఒక ఎమ్మెల్యేను ఎంపిగా పంపాలని వైసిపి అధినాయకత్వం ప్రయత్నిస్తోంది. బుధవారం రాత్రి పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే పార్టీ అగ్రనాయకులను కలవగా ఎంపిగా పోటీ చేయండి అని సూచించినట్టు తెలిసింది. దీంతో ఆయన కొంత సమయం ఇవ్వండి ఆలోచించి చెబుతానని అన్నట్టు సమాచారం. కృష్ణదేవరాయులకు ఎక్కడ అవకాశం కల్పిస్తారన్నదీ ఇంకా స్పష్టత రాలేదు. గుంటూరు ఎంపిగా కూడా గతంలో కొంతమంది పేర్లు పరిశీలించినా ▶ 2లో

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు లంచం

రూ.45 వేలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎఇ 2 లో



గుంటూరులో పొర్లు దండాలు పెడుతున్న కార్మికులు

పొర్లు దండాలు.. వీధుల్లో ర్యాలీలు..

9వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె - నరసరావుపేటలో శిబిరం ధ్వంసం

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

మున్సిపల్ కార్మికులకు సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల సాధన కోసం చేస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బుధవారం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట సమ్మె శిబిరంలో కార్మికులు పొర్లు దండాలు పెట్టి, మా సమస్యలు పరిష్కరించండి మహా ప్రభో ▶ 2లో



నరసరావుపేటలో పోటీ కార్మికులను అడ్డుకోకుండా సమ్మె కార్మికులను నిలువరిస్తున్న పోలీసులు

బకాయిల కోసం యుటిఎఫ్ పోరుబాట

గుంటూరు, నరసరావుపేటలో 12 గంటల పాటు ధర్నాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, గుంటూరు

బకాయిల చెల్లింపుపై రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో బుధవారం 12 గంటల ధర్నా చేపట్టారు. నరసరావుపేటలోని గాంధీపార్కు వద్ద ధర్నాను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రారంభించారు. రెండు చోట్లా ధర్నాల్లో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు ఆర్థిక పరిస్థితి బాగుందని ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీలో ప్రకటన చేశారని, కానీ ఆర్థిక శాఖ అధికారులు మాత్రం పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని చెబుతున్నారని అన్నారు. ఏది వాస్తవమో తెలియజేస్తూ ప్రభుత్వం స్వేతపత్రం విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీతాల కోసమే సొమ్ము అంతా ఖర్చు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయటం సరికాదన్నారు. ప్రజలు ఎంత పన్నులు కడుతున్నారు, వారికి ఇచ్చేది ఎంత, జీతాలకు ఇచ్చేది ఎంత, ప్రజా ప్రతినిధులకు ఇచ్చేది ఎంతో తెలియజేస్తూ సమగ్ర నివేదిక ప్రజల ముందు ఉంచాలన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.1896 కోట్లు బకాయిలు బడ్జెట్‌కు సంబంధించిన డబ్బు కాదని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్ము అని చెప్పారు. మా డబ్బులు మాకు ఇవ్వటానికి ఇన్ని ఆంక్షలు ఏంటని ప్రశ్నించారు. ఉద్యోగులకు ఒకటో ▶ 2లో

నరసరావుపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు



పొర్లు దండాలు.. వీధుల్లో ర్యాలీలు..

(మొదటి పేజీ తరువాయి)

అంటూ విన్నవించుకున్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో సమ్మె శిబిరం వద్ద నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. అనంతరం ఆర్‌డిఒ ఎం.శేషిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గుంటూరు శిబిరంలో నాయకులు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా కీర్తించిన ప్రభుత్వానికి వారి సమస్యలు పరిష్కరించే శ్రద్ధ లేదని అన్నారు. క్రమబద్ధీకరిస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే హామీలు ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. చాలీచాలని వేతనాలతో, నిత్యం అనారోగ్యాలకు గురవుతు మున్సిపల్ కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. ఇతర సంఘాలు కూడా సమ్మెలోకి రావటం శుభ పరిణామం అన్నారు. కార్మికుల సమస్య పరిష్కారం అయ్యే వరకూ సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. సమ్మెకు కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి గార ఉషారాణి, జనసేన పార్టీ నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, టియన్‌టియుసి రాష్ట్ర నాయకులు నారా జోషి, ప్రోగ్రెసివ్ సఫాయి కర్మ చారి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నిమ్మకాయల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అంజిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.ధనశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చంద్రకళ మద్దతు తెలియజేశారు. సమ్మె శిబిరంలో పారిశుధ్య, ఇంజనీరింగ్, వెహికల్ షెడ్ డ్రైవర్లు, క్లీనర్లు, సూపర్వైజర్లు, మెకానికులు, పార్క్ వర్కర్లు, స్ట్రీట్ లైటింగ్ విభాగం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నాయకులు పి.శ్రీనివాసరావు, నాయకులు పూర్ణచంద్రరావు, కాటంరాజు, ప్రసాద్, గాలి శ్రీనివాసరావు, ప్రభుదాసు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సిలార్ మసూద్ మాట్లాడారు. జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్, నాయకులు టి.మల్లయ్య, డి.యోహాను, కార్మికులు జయరాజు,నవీన్,శేఖర్,దీనమ్మ, సాల్మన్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పోటీ కార్మికులను అడ్డుకోకుండా సమ్మె కార్మికులను పోలీసులు సమ్మె శిబిరం వద్ద నిలవరించారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరం ధ్వంసం

టెంటును చించేసి డిమాండ్ల ఫ్లెక్సీని తొలగించిన దుండగులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కష్టానికి తగిన ప్రతిఫలం, జీవన భద్రత కోసం మున్సిపల్ కార్మికులు పోరాడుతున్నారని, అయితే వారి సమ్మె విచ్ఛిన్నానికి కుట్రలు సాగుతున్నాయని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పోటీ కార్మికులను పెట్టిస్తుండగా కార్మికులు ప్రతిఘటిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున సమ్మె శిబిరాన్ని గుర్తుతెలియన దుండగులు ధ్వంసం చేశారు. టెంట్‌ను పూర్తిగా చించి వేసి డిమాండ్లు రాసి ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు. ఇది అధికార పార్టీకి చెందిన వారి పనేనని, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు సమ్మె విచ్ఛిన్నానికి యత్నిస్తున్నారని సిలార్ మసూద్‌తోపాటు కార్మికులు, నాయకులు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ సమ్మె జరుగుతున్నా ఇలాంటి పరిస్థితి ఎక్కడా లేదన్నారు. దుశ్చర్యలకు పాల్పడకుండా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. కార్మికుల సమస్యల పట్ల స్పష్టమైన హామీలు ఇచ్చిన రాజకీయ పార్టీలకే వచ్చే ఎన్నికల్లో తమ ఫెడరేషన్ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ దురాగతానికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు లంచం

రూ.45 వేలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎఇ

ప్రజాశక్తి - రాజుపాలెం : పొలానికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసేందుకు గాను రూ.45 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి విద్యుత్ ఎఇ వనజ విజ్ఞాన ప్రసాద్ బుధవారం పట్టుబడ్డారు. మండలంలోని ఉప్పలపాడుకు చెందిన రైతు సరికొండ వెంకటేశ్వరరాజు తన పొలానికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మంజూరు చేయాలంటే లంచం ఇవ్వాలని ఎఇ డిమాండ్ చేయడంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో మండలంలోని రెడ్డిగూడెంలో రైతు నుండి రూ.45 వేలను ఎఇ తీసుకుంటుండగా అప్పటికే అక్కడ మాటువేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ అడిషన్ ఎస్పీ ఎం.మహేందర్, సిఐలు అంజిబాబు, కిరణ్ పాల్గొన్నారు.

బకాయిల కోసం యుటిఎఫ్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

తేదీన జీతం చెల్లించటం ప్రభుత్వ బాధ్యతని చెప్పారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, సకాలంలో డిఎలు చెల్లిస్తామని, మెరుగైన పిఆర్‌సి ఇస్తామని, ప్రతి ఏటా డిఎస్‌సి నియామకాలు చేపడతామని తదితర హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని, ప్రతి నెలా 1వ తేదీన జీతాలు చెల్లించాలని, లేదంటే ఈనెల 9, 10 తేదీల్లో విజయవాడలో 36 గంటల ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి మాట్లాడుతూ ఆగస్టు 23, 24 తేదీల్లో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో 2023 సెప్టెంబర్ నాటికి అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రివర్గ ఉప సంఘం ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. వివిధ అవసరాల కోసం దాచుకున్న పిఎఫ్ లోన్లు సిలిండర్ లీవ్ల వంటి బకాయిలు ఫైనల్ పేమెంట్లు చెల్లించకపోగా ఇదేమని అధికారులు అడిగితే ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని అంటున్నారని విమర్శించారు. నరసరావుపేట ధర్నాకు సంఘీభావంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.గోపాలరావు మాట్లాడారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



కె.హనుమంతరెడ్డి, ఎస్.ఆంజనేయ నాయక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, శ్రామిక మహిళ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ డి.శివకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీశ్వరరెడ్డి మద్దతు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షులు కె. శ్రీనివాసరెడ్డి సహాధ్యక్షులు ఎం.మోహన్ రావు కోశాధికారి జె.వాల్యా నాయక్, జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు, ఆర్.అజయ్ కుమార్, పి.నాగేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాస్‌రావు, ఎ.శ్రీనివాసరావు అయేషా సుల్తానా, అరుణకుమారి, మల్లికా బేగం, తిరుపతి స్వామి, జమాల్, చంద్రశేఖర్, ఎం.పోలయ్య, కాసిం పీరా పాల్గొన్నారు. గుంటూరు ధర్నాలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్ కుసుమ కుమారి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏఎల్.శివపార్వతి, కోశాధికారి ఎండి.గయాసుద్దౌలా పాల్గొన్నారు.

కదం తొక్కిన అంగన్‌వాడీలు

(మొదటి పేజీ తరువాయి)

నిలిపేశారు. ఎక్కడికక్కడ పోలీసులు అంగన్‌వాడీలను అడ్డుకున్నారు. పోలీసుల హడావుడితో కలెక్టరేట్ పరిసర ప్రాంతాలు ఉద్రిక్తంగా మారాయి. కాగా అంగన్‌వాడీలు తొలుత జిల్లా కోర్టు వద్ద నుండి కలెక్టరేట్ వరకూ ర్యాలీ చేపట్టారు. ర్యాలీని అడ్డుకొని, నాయకుల్ని అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నం చేయగా, అంగన్‌వాడీలు అడ్డుకున్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజిని అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నించగా అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు అడ్డుకుని వేగంగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు.వందల మందితో ప్రారంభమైన ఆందోళన ఒక్కొక్కరుగా చేరుకోవటంతో వేలాది మందితో జరిగింది. కలెక్టరేట్ వద్ద ఆందోళన ప్రారంభైన తర్వాత అక్కడికి వస్తున్న అంగన్‌వాడీలను నగరంపాలెం ఎస్‌బిఐ వద్ద అడ్డుకోవటంతో వందల మంది అక్కడే బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం వారిని కూడా కలెక్టరేట్ వద్దకు వెళ్లటానికి పోలీసులు అనుమతించారు. ఆందోళనలో ఉద్యమ గీతాలకు ఆట, పాటలు పాడారు. కొద్దిసేపు నేలపై పడుకొని నిరసన తెలిపారు. జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి ఆందోళన వద్దకు సమస్యలు తెలుసుకున్నారు. తర్వాత ఆమె మీడియాతో మాట్లాడారు. అంగన్‌వాడీల ప్రధాన డిమాండ్లన్నీ దాదాపుగా నెరవేర్చిందని, కావున 5వ తేదీలోగా సమ్మె విరమించాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆందోళనలో గుంటూరు నగరానికి చెందిన అంగన్‌వాడీ బాజీబి స్పృహ తప్పి పడిపోవటంతో జిజిహెచ్‌కు తరలించారు. తర్వాత హాస్పిటల్‌లో మరో అంగన్‌వాడీ మొబీనా స్పృహ తప్పి పడిపోవటంతో ఇద్దరికీ వైద్యం అందిస్తున్నారు.

బైటాయింపులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. తాము గొంతెమ్మ కోర్కలు కోరట్లేదని, ఇచ్చిన హామీలు అమలు చేయమంటున్నామని చెప్పారు. 23 రోజులుగా సమ్మె చేస్తుంటే సమస్యలు ఎట్టా పరిష్కరించాలో ఆలోచించకుండా, సమ్మెను విచ్ఛినం చేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ ప్రభుత్వం సమ్మె పట్ల మొదటి నుండి కక్షపూరితంగా వ్యవహరిస్తూ, అడ్డుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. సమ్మెలోకి వెళ్లొదని, బెదిరించటం, సెంటర్ల తాళాలు పగలగొట్టించటం, సచివాలయ ఇతర శాఖల ఉద్యోగులతో సెంటర్లు నడిపించాలని, అధికార పార్టీ నాయకులతో దుష్ప్రచారం వంటి అన్ని ప్రయత్నాలు విఫలం అయ్యాయయన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాటాకు చప్పులకు భయపడే ఉద్యమ చరిత్ర తమది కాదన్నారు. గతంలో ప్రభుత్వాలను మార్చిన ఉద్యమ చరిత్ర ఉందన్నారు. ప్రధాన డిమాండ్లు అయిన వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు నెరవేర్చే వరకూ సమ్మె ఆగదని స్పష్టం చేశారు. ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి మద్దతుగా ప్రసంగించారు. సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి కె.నళినీకాంత్ ఆందోళనలో పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, నాయకులు ఎన్.శివాజీ, కె.శ్రీనివాస్, బి.లక్ష్మణరావు, ఎం.భాగ్యరాజు, వి.దుర్గారావు, ఎన్.రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టరేట్‌కు అంగన్వాడీలు వేలాదిగా తరలిరావడంతో ఆ ప్రాంతమంతి కిక్కిరిసింది. ఎండను సైతం లెక్కచేయకుండా అంగన్వాడీలు రహదారిపైనే బైటాయించి అక్కడే భోజనాలు చేశారు. కోలాటం ఆడి నిరసన తెలిపారు. అయితే కలెక్టరేట్‌లోకి వెళ్లకుండా పోలీసులు భారీగా మొహరించి కార్యాలయం గేట్లు మూసివేయడంతో అంగన్వాడీలు 4 గంటల పాటు రోడ్డుపై కూర్చోవాల్సి వచ్చింది. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కె. వినాయకం అంగన్వాడీల వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. బైటాయింపులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్, ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా మంత్రుల సైతం అంగన్వాడీల సమస్యల గురించి పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు ఎ.గోపాలరావు, వై.రాధాకృష్ణ, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మద్దతుగా మాట్లాడారు. ప్రభుత్వ కుట్రలు, నిర్బంధాలను తిప్పికొడుతూ సాగుతున్న అంగన్వాడీల సమ్మెకు తమ పూర్తి సంఘీభావం, మద్దతు ఉంటాయని ప్రకటించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిఐటియు, అంగన్వాడీ నాయకులు సిలార్ మసూద్, ఎస్.వెంకటేశ్వరరాజు, ప్రసన్న, అహల్య, కవిత, జయలక్ష్మి, నిర్మల, శాంతమణి, రమణ, ఉష, ఎఐటియుసి నాయకులు హెల్డాఫ్లోరిన్స్, శోభరాణి, విజయలక్ష్మి హసీనా పాల్గొన్నారు.

ఎంపి స్థానాలపై వైసిపి కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల పార్టీలో చేరిన అంబటి రాయుడు వైపు మొగ్గుచూపారు. బాపట్ల ఎంపి నందిగం సురేష్‌ను కూడా మరోచోటికి మారుస్తారని సమాచారం. ఆయన స్థానంలో మాజీమంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ పేరునుపరిశీలిస్తున్నట్టు తెలిసింది. నేరుగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వకపోతే తనకు రాజ్యసభకు వెళ్లే అవకాశం ఇవ్వాలని సిఎం జగన్‌ను కోరాలని డొక్కా ప్రయత్నిస్తున్నారు. గతకొంత కాలంగా సిఎం జగన్ అప్పాయింట్‌మెంట్ కోరుతున్నా ఇంకా అనుమతి రాలేదు. ఈనేపథ్యంలో ఇటీవల తాడికొండలో జరిగిన బస్సు యాత్రలో తనకు సిఎంతో అప్పాయింట్‌మెంట్ ఇప్పించాలని ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల సమన్వయకర్తలు రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను కోరారు. కానీ వారు ఇంతవరకు స్పందించలేదు. టిడిపి అభ్యర్థుల ప్రకటనకు ముందే వైసిపి ఎంపి అభ్యర్థుల ప్రకటన ఉంటుందని అధికారపార్టీ నేతలు చెబుతున్నారు.టిడిపి నుంచి గల్లా జయదేవ్ పోటీ చేస్తారా లేదా అన్న అంశం ఇంకా సంశయంగానేఉంది.ఆయన స్థానంలో మరో వ్యాపార వేత్తను ఎంపిక చేస్తారని ప్రచారం జరుగుతోంది. నర్సరావుపేట ఎంపిగా బిసికి ఇవ్వాలని గతంలో ఆలోచన చేసినా సామాజిక సమీకరణలో మరో బలమైన అభ్యర్థి కోసం అన్వేషిస్తున్నట్టు టిడిపి వర్గాలు చెబుతున్నాయి.



చిన్నారి తల్లితండ్రులను సత్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

ఆడపిల్ల పుడితే ఆస్పత్రిలోనే వేడుకలు

బంగారు తల్లి 2.0 పథకాన్ని ప్రారంభించిన పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : బాలికల పట్ల వివక్షను రూపు మాపే ప్రయత్నంలో భాగంగా బంగారు తల్లి పథకాన్ని తెచ్చామని, ఆడపిల్ల పుట్టుకను పండుగలా చేయనున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన ఆడపల్లిలకు ఇక్కడి నుండి నుండే పుట్టినరోజు వేడుకలు జరుపుకునేలా వారి ఫొటో తీసి ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది మొత్తం బంగారు తల్లి 2.0 పేరుతో ఓ పండగ రోజు జరుపుకునేలా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఈ మేరకు కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో బుధవారం ప్రారంభించారు. పుట్టిన బిడ్డలతో (ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లికి) పాటు కేకును కట్ చేసి పెట్టారు. ఆడపిల్లకు గుర్తింపు కార్డును తల్లికి ఇచ్చారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం, బుధవారం... పట్టణ ప్రాంతాల్లో గురువారం, శుక్రవారం ప్రత్యేకంగా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చేపట్టనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి నుంచి ఆ బిడ్డను తల్లిదండ్రులు తీసుకువెళ్లిన తర్వాత అంగన్వాడి స్కూల్లో ఏర్పాట్లు ఐసిడిఎస్ అధికారులు చేస్తారని, అక్కడి నుండి నేరుగా 1 నుంచి 5 తరగతి వరకు ప్రాథమిక విద్య, ఆ తర్వాత 6 నుంచి 10 తరగతి వరకు, ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ చదివే వరకు వారికి ప్రభుత్వం అన్ని వసతులు వనరులు కల్పి స్తుందని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి మాట్లాడుతూ బంగారు తల్లి 2.0 కార్య క్రమం ఒక్క పల్నాడు జిల్లాలోనే జరుగుతుందని, ప్రత్యేక పాంప్లెట్ వేయించి బంగారు తల్లి పథకంలో ఆడపిల్లలకు వర్తింపజేసే పథకాల వివరాలను ఇందులో నమోదు చేసి, ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులందరికీ పంపిణీ చేయనున్నారని వివరించారు. పల్నాడు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ మిట్ట పల్లి రమేష్, డిసిహెచ్ఒ సి. హెచ్. రంగారావు పాల్గొన్నారు.

హామీ మేరకు పింఛను పెంచాం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : సామాజిక పింఛన్లు ప్రతినెలా ఒకటో తేదీన ఇచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. బుధవారం శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3000 పెంపుదల వారోత్సవాలలో ఆమె పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మండలం కంభం పాడు గ్రామ సమీ పంలో బుధవారం ఉద యం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి వివరాల ప్రకారం మాచర్ల వైపు నుండి దాచేపల్లి వైపు ఆటో సరుకులతో వెళుతోంది. రెంటచింతల వైపు నుండి మాచర్ల వైపు ద్విచక్రవాహనంపై యువకుడు వస్తున్నాడు. ద్విచక్ర వాహనం,ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహ నంపై వస్తున్న తిక్క కోటేశ్వరరావు(30) మృతి చెందాడు. ఆటో డ్రైవర్ ఆవుల అంజికి స్వల్ప గాయా లయ్యాయి. రెంట చింతలలో నివాసం ఉండే కోటేశ్వరరావు, మాచర్లలో ఉం టున్న అ న తల్లిదండ్రుల వద ఉం టున్నాడు. రెంటచింతల వెళ్లి తన పిల్లలకు పుస్తకాలు, బ్యాగులు తీసుకొని మాచర్ల వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కోటేశ్వ రరావుకు భార్య ,కూతురు, కొడుకు ఉన్నారు. కోటేశ్వరరావు మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనం తరం వారి బంధువులకు అప్పగించారు రూరల్ పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

అశోక్ లేలాండ్ వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రం ముప్పాళ్లలోని ఊరి చివర గల పెట్రోల్ బంక్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముప్పాళ్లకి చెందిన షేక్ మన్సూర్ వలి (40) గ్రామంలోని ఊరి చివర గల పెట్రోల్ బంక్ వద్ద కూరగాయల దుకాణం నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలో దుకాణం వద్దే మన్సూర్ వలి కుర్చీలో కూర్చొని కూరగాయలు శుభ్రం చేస్తుండగా సత్తెనపల్లి నుండి నర్సారావుపేట వెళు తున్న అశోక్ లేలాండ్ వాహనం ఒక్కసారిగా మన్సూర్ వలి మీదకు దూసుకువచ్చింది.



తీవ్ర గాయాలైన అతన్ని నర్సా రావుపేట కు తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలి స్తుం డగా మార్గం మధ్యలో మృతి చెందాడు.ప్రమాదానికి కారణ మైన వాహనాన్ని స్టేషన్ కు తరలించారు. డ్రైవర్ ను ముప్పాళ్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నాటు సారా బట్టీలు ధ్వంసం

ప్రజాశక్తి-అచ్చంపేట: మండల పరిధిలోని చల్లగిరగ సమీ పంలోని అడవి ప్రాంతాల్లో ఉన్న సారాయి తయారీ కేంద్రాన్ని మంగళవారం అర్ధరాత్రి రాత్రి ధ్వంసం చేసినట్లు అచ్చంపేట ఎస్సై సిహెచ్ మణికృష్ణ తెలిపారు. 5 లీటర్ల నాటు సారా స్వాధీ న పరుచుకుని, 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి నట్లు చెప్పారు. భుక్య కృష్ణను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.44/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.S.A.LENIN BABU AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1 MR.SINGU AHMED LENIN BABU, S/O.S.ANKAMMA CHOWDARY, R/O.D.NO. 3-77, KONDRUVARIMULA, GANAPAVARAM (P), NADENDLA (M), PALNADU DIST.
OPPONENT NO.3MR.KATRU SRINIVASA RAO, S/O.K.VENKATESWARLU, R/O.D.NO.3-117, HIGH SCHOOL ROAD, GANAPAVARAM (P), NADENDLA (M), PALNADU DIST.
OPPONENT NO.5: MR.BONAGIRI RAJU, S/O.MADHUSODANA RAO, SUB INSPECTOR, (LAW AND ORDER), R/O.D.NO.1-9-14-1, SANTHI NAGAR, GANAPAVARAM (P), NADENDLA (M), PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,3 and 5 of you and 3 others for recovery of Rs.2,80,317/- (Rupees TWO LAKHS EIGHTY THOUSAND THREE HUNDRED AND SEVENTEEN ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent Nos.1,3 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.28/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.M.HANUMANTHU NAIK AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.3. Mr. Dakkumadugula Balaiah, S/o. Venkaiah, W/As. Junior Asst., O/o. A.D. of Agriculture, Krosur Post & Mandal, Palnadu Dist. On Deputation A.D. of Agriculture, Vinukonda Post & Mandal, Palnadu Dist. R/o. D.No.11-13-37, Check post Bazar, ramireddypet, Narasarao pet, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent No.3 of you and 4 others for recovery of Rs.2,47,989/- (Rupees TWO LAKHS FORTY SEVEN THOUSAND NINE HUNDRED AND EIGHTY NINE ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent No.3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. No. 44/2022 in O.S. 229/2018

బిట్వీన్ :
Kolluru Raghavamma and others ... పిటీషనర్స్ / వాదులు
ఎదిరి
Kolluru Sumithra Devi and others ... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To,
R13. Kolluru Kasturi, W/o Late Subbaiah Naidu, D.No. 2-29-32, Nandulapet, Tenali.
R15 : Maddiboina Udaya Bhaskar, S/o Subba Rao, D.No. 1-1-42, Kokavari Street, Nazar pet, Tenali.

పై నెంబరులో పిటీషనర్స్ మీపై సదరు కోర్టులో ఫైనల్ డిక్రీ కొరకు పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 22-1-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 22-1-2024

దర్శి శివ కోటేశ్వరరావు,
వాది తరఫు అడ్వకేట్, తెనాలి.
సెల్ : 94406 31920

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.37/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.P.SIVA PRASAD AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.4. MR.NIMMITI DURGA RAO, S/O.N.RAMUDU, W/as.KHALASI, O/O.S.S.E/TM/ S.C.RLY, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent No.4 of you and 4 others for recovery of Rs.53,502/-(Rupees FIFTY THREE THOUSAND FIVE HUNDRED AND TWO ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent No.4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

దావా సమను
ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
OS No : 144/2016

కడియాల అంజమ్మ .... వాది
వర్సెస్
కామేపల్లి వీరాంజనేయులు వగైరా ... ప్రతివాదులు

To
D6) ఏలూరి శ్రావణి తండ్రి శివరామాంజనేయులు 3rd లైను, చైతన్యపురి, సాయిబాబాగుడిరోడ్డు గుంటూరు.

వాది మీ వగైరాలపై డిక్లరేషన్ మరియు పర్మినెంట్ ఇంజెక్షన్ వగైరా పరిహారముల నిమిత్తం పై నెంబర్ న దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 10-01-202కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30 కి పైకోర్టులో స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందుతీర్మానించబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 10-01-2024

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
మొలకలపల్లి అజయ్‌బాబు
గుంటూరు రామమూర్తి
వాది తరపున అడ్వకేట్స్
రాజా పానగల్‌రోడ్డు, ఒంగోలు

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.32/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.B.CHITTI BABU AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1. Mr. Bandarapu Chitti Babu, S/o. Narayana(Late), Occ: Bussiness, R/o. D.No.7-6-656, 2/5 Lane, Sanjeevaiah Nagar, Guntur.
OPPONENT NO.2. Mr. Turaka Prasanna Kumar, S/o. T.Bhakthavatsalam, R/o. Flat No. D-5, Swapna Souda Appartments, 10th Lane, A.T. Agraharam, Guntur.
OPPONENT NO.3. Mr.Kurapati Vara Prasad, S/o. K.Emmaniel, W/As. Typist, O/o. Joint Director S.W., Collectorate Office, Guntur. R/o. D.No.4-16-19, 3rd Lane, BharathPet, Guntur.
OPPONENT NO.4. Mr.Javvaji Sambasivarao, S/o. J.Lakshminarayana, Occ: Prop: M/s. Sambasiva Cable Net work, D.No.76-34, Sangadigunta, Guntur. R/o. Flat No.FF-2, D.No.20-1-16, Sai Maruthi Appartments, Nukavari Street, Guntur.
OPPONENT NO.5. Mrs. Bandarapu Nagaratnam, W/o. B.Narayana(Late), Occ: House Wife, . R/o. D.No.7-6-656, 2/5 Lane, Sanjeevaiah Nagar, Guntur.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,2,3,4 and 5 of you for recovery of Rs.2,42,677/- (Rupees TWO LAKHS FORTY TWO THOUSAND SIX HUNDRED AND SEVENTY SEVEN ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent Nos.1,2,3,4 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

పేరుమార్పు

నేను పొలిమెట్ల మరియమ్మ W/o పొలిమెట్ల శ్రీను, నివాసం డోర్ నెం. 10-280/2, ఇండస్ట్రియల్ ఏరియా, యర్రబాలెం, కాళికాదేవి గుడి దగ్గర, మంగళగిరి, గుంటూరుజిల్లా. నా యొక్క పూర్వపుపేరు పొలిమెట్ల మరియమ్మ, కొత్తగా పేరు మార్చుకున్న తర్వాత నా కొత్తపేరు పొలిమెట్ల మరియకుమారిగా మార్చటం జరిగింది. నేటి నుండి నా పేరు పొలిమెట్ల మరియకుమారి (POLIMETLA MARIYAKUMARI W/o పొలిమెట్ల శ్రీను (POLIMETLA SRINU) గా పిలవబడును. బజాజ్ అలియన్జ్ పాలసీలో మార్పు కొరకు, నేను పొలిమెట్ల మరియమ్మ మరియు పొలిమెట్ల మరియకుమారి రెండు పేర్లు ఒకటే అని తెలుపబడుతున్నది. (Both Names are Same)

NOTICE
IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE : GUNTUR
A.S. NO. 12/2021

Between :
Ravula Kamala Kumari & another ...Appellants
And
Thavva Sesha Kumari & others ... Respondents

To,
R2 : Dharanikota Sai,
R3 : Dharanikota Rohit (Being Minors, Rep. by their grand mother Ravula Kamala Kumari) both are R/o D.No. 17-2-3/180, Golusu KondalaRao Nagar, Old Guntur, Guntur.
R10 : Mundru Rama Krishna, S/o Padma, R/o D.No. 15-6-40, Redla Bazar, Old Guntur, Guntur.

పై నెంబరు Appealలో R2, R3 & R10 రెస్పాండెంట్స్‌కు నోటీసు నిమిత్తం వాయిదా ది.22-01-2024 తేదీకి వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టు యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ పరచడమైనది.

వాయిదాతేది : 22-01-2023

జి.సీతారామిరెడ్డి,
అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, గుంటూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.34/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.K.SANKARA RAO AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.3: Mr.Male Mariya Das, S/o. M. Prasada Rao, W/As. Work Inspector, O/o.D.E.E., N.S.J.C. O & M Sub Division, Amaravathi Post and Mandal, Guntur Dist. R/o. Q.No.a/1, N.S.P. Colony, Sattenapalli Post&Mandal, Palnadu Dist..

Please take notice that the above dispute is filed against Opponent No.3 of you and 4 others for recovery of Rs.8,40,246/- (Rupees EIGHT LAKHS FORTY THOUSAND TWO HUNDRED AND FORTY SIX ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., pponent No.3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District egistrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of hits, on that day the matter will be heard and decided exparte basis on the material vailable.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.36/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.B.SAMBAIAH NAIK AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.3. Mr.Shaik Mahaboob Subhani, S/o. Sk. Abdul Kareem, R/o. D.No. 1-3-66, Ranga Colony, Gantasala vari Veedhi, , Sattenapalli Post & Mandal, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent No.3 of you and 4 others for recovery of Rs.5,12,135/- (Rupees FIVE LAKHS TWELVE THOUSAND ONE HUNDRED AND THIRTY FIVE ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent No.3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.38/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.B.SRINIVASA RAO AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.4. Mr.Megavathu Hanumanthu Naik, S/o. M. Buddya Naik, W/as. Driver, Staff No.729337, O/o. D.M., A.P.S.R.T.C.Depot, Chilakaluripet Post and Manadal, Palnadu Dist. R/o. D.No.2-820, Sugali Colony, Chilakaluripet Post and Mandal, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent No.4 of you and 5 others for recovery of Rs.1,58,740/- (Rupees ONE LAKH FIFTY EIGHT THOUSAND SEVEN HUNDRED AND FORTY ONLY) and the same is posted to 20- 01-2024 for the appearance of you i.e., pponent No.4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA No : 310/2018
ఇన్
OS No : 144/2016

కడియాల అంజమ్మ .... పిటిషనరు(వాది)
వర్సెస్
కామేపల్లి వీరాంజనేయులు వగైరా ... రెస్పాండెంట్లు (ప్రతివాదులు)

To
R6) ఏలూరి శ్రావణి
తండ్రి శివ రామాంజనేయులు 3rd లైను, చైతన్యపురి, సాయిబాబా గుడి రోడ్డు, గుంటూరు.

పిటిషనరు(వాది) మీవగైరాల పై డిక్లరేషన్ మరియు పర్మినెంట్ ఇంజెక్షన్ వగైరా పరిహారముల నిమిత్తం దావా చేసి దావా తీర్మానం అయ్యేవరకు పిటిషనరు(వాది) అనుభవములకు అడ్డు ఆటంకములు కలుగ చేయకుండా టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం పై పిటిషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 10-01-2024కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30 కి పై కోర్టులో స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 10-01-2024

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //


ఇట్లు
మొలకలపల్లి అజయ్‌బాబు
గుంటూరు రామమూర్తి
వాది తరపున అడ్వకేట్స్
రాజా పానగల్‌రోడ్డు, ఒంగోలు


డిఆర్ఒకు ఫిర్యాదు చేస్తున్న సిపిఎం, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు

ఓట్ల అవకతవకలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వినుకొండ నియోజకవర్గంలో జరిగిన ఓట్ల అవకతవకలకు పాల్పడిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా రెవెన్యూ అధికారి కె. వినాయకంకు సిపిఎం టిడిపి బిజెపి జనసేన నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్న వైసిపి రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో అక్రమ ఓట్లతో గెలుపొందాలని చూస్తుందని మండిపడ్డారు. ఓటర్ల మార్పులు చేర్పులు తొలగింపులు, పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు ఆదేశాల మేరకు ఓట్ల అవకతవకలపై ఆధారాలతో సహా ఫిర్యాదులు చేశామన్నారు. బిజెవి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శివశంకర్ తదితరులు

వైఎస్సార్ పెన్షన్ కానుక
లబ్ధిదారులకు రూ.84.45 కోట్లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా వ్యాప్తంగా 2,84,108 మంది పెన్షన్ లబ్ధి దారులకు రూ.84.45 కోట్లను ప్రతి నెలాఅందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్ పెన్షన్ కానుక పెంచిన పెన్షన్ రూ. 3 వేలు అందించే కార్యక్రమంలో భాగంగా కాకినాడ రంగరాయ వైద్య కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొనగా జిల్లా స్థాయి అధికారులతో స్థానిక కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ పెన్షన్ లబ్ధిదారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక భద్రత కింద అందచేస్తున్న 'వై ఎస్ ఆర్ పింఛను' జనవరి ఒకటి నుంచి మరో రూ 250 లు పెంచడం ద్వారా రూ.3 వేలను లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరైన 2995 మందికి రూ 8985 కోట్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల సమక్షములో ఈ నెల 1 వతేది నుండి 6 వ తేదీ వరకు ఆయా మండలాలు, మున్సిపాల్టీల్లో నిర్వహిస్తున్నామన్నారు.



శ్రీ శారదమాత జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కంభంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో శ్రీ శారదమాత 171వ ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణా సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 9వ రోజు గురువారం పిడుగురాళ్ల పట్టణంలో సమ్మె శిబిరం కొనసాగించారు. సమ్మె శిబిరంలో కార్మికులతో పాటుగా మున్సిపల్ వర్కర్స్ పల్నాడు ఏరియా కార్యదర్శి ఎ.సాల్మన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయక సేవలు చేస్తే ఈ ప్రభుత్వాన్ని కనికరం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మాట్లాడుతూ తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు పారిశుద్ధ కార్మికులు కే సీతారామయ్య, కె.కొండలు, ఎ.రామారావు , ఎన్.సురేష్, బి.వెంకటేశ్వర్లు, టి.శ్యాంకోటి, పద్మ, వీరమ్మ, సుజాత, అనంతలక్ష్మి, జయేంద్ర, వెంకటమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

దీక్షనుఉద్దేశించి సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి జడరాజకుమార్ మాట్లాడుతూ మహిళల , కార్మికుల పక్షపాతి అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ నేడు పారిశుధ్య కార్మికులు పనికి సమాన వేతనం ఇవ్వాలని , తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకుని వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికులు ఒంటికాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల జిల్లా సహాయ కార్యదర్శి చంద్రకళ, పెదవెంకయ్య పాల్గొన్నారు .

ప్రజాశక్తి - మాచర్ల

సమ్మె శిబిరంలో సిఐటియు నాయకులు బండ్ల మహేష్ మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు కొమర రమణ అనసూర్య పాల్గొన్నారు. మున్సిపాల్టీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులు మిగిలిన వారు కూడా బుధవారం సమ్మె బాట పట్టారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్టియుసి, బిఎస్పి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు కార్యా లయం ఎదురుగా ఏర్పాటు చేసిన శిబిరంలో వారు సమ్మెలో కూర్చున్నారు. సిటియు నాయకులు అబ్రహం లింకన్, ఎఐటియుసి నాయకులు బాబురావు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు మద్దతు తెలుపుతూ శిబిరంలో కూర్చున్నారు.









యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేట మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద బుధవారం యుటిఎఫ్ కేలండర్‌ను ఎంఈవోలు ఎం.శ్రీనివాసరావు, ఆర్.నరసింహారావు బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ పనిచేస్తుందన్నారు. కేలండర్ ఆవిష్కరణలో యుటిఎఫ్ అచ్చంపేట మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, షేక్ బాషా, ప్రకాష్‌రావు, ఎం.శ్రీనివాసరావు, కె.వెంక టేశ్వరరావు, యు.సత్యనారాయణ, ఎస్. వాసవి, కన్యక, విజయ,మోజీ, రఘునాథ్,సౌరెడ్డి పాల్గొన్నారు.


కంటెపూడి లో ముగ్గులను పరిశీలిస్తున్న మంత్రి అంబటి

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం కంటెపూడిలో ముగ్గుల పోటీలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పరిశీలించారు. సంక్రాంతి సందర్భంగా గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న రంగవల్లుల పోటీలను బుధవారం ఆయన పరిశీలించారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేస్తామని, ఈ నెల12న ముగింపు వేడుకలు జరుగుతాయని, గ్రామ స్థాయిలో జరిగిన ముగ్గుల పోటీల్లో 243 మంది మహిళలు పాల్గొన్నట్లు మంత్రి చెప్పారు.

ప్రజా ఉద్యమాలను అవమానిస్తే ఘోర ఓటమి తప్పదు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి సిపిఎం, సిపిఐ నేతల హెచ్చరిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఒక వైద్యునిగా, ప్రజా ప్రతినిధిగా సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిని కమ్యూనిస్టులు(సిపిఎం, సిపిఐ) ఏనాడు ఒక మాట కూడా అనలేదని, అయినప్పటికీ కావాలనే దుర్దేశపూర్వకంగా కమ్యూనిస్టులపై అవాకులు,చవాకులు పేలుతున్నారని సిపిఎం, సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాటాలు చేస్తారని, అవసరమైతే ప్రాణ త్యాగానికైనా వెనుకాడరని అన్నారు. నేటి రాజకీ యాలలో విలువలతో ప్రజల పక్షాన పోరాటం చేస్తోంది కమ్యూనిస్టులేనన్న విషయం పాలక ,ప్రతిపక్షాలు తెలుసుకోవాలని అన్నారు. సీట్ల కోసం, డబ్బు కోసం టిడిపి వాళ్లు వైసిపిలోకి, వైసిపికి చెందినవారు టిడిపిలోకి చేరిన దాఖలాలు అనేకం ఉన్నాయన్నారు. కమ్యూనిస్టులు దేవుళ్లను పూజించరని తెలిసి కూడ చెత్తలో దొరికిన దేవుని పటాలను కమ్యూనిస్టులు వేశారని ఎమ్మెల్యే దుష్ప్రచారం తగదని అన్నారు. అన్ని మతాల సాంప్రదాయాలను గౌరవించేది కమ్యూనిస్టులేనని గ్రహిం చాలన్నారు. దేవుని పటాలు చెత్త డబ్బాలో ఎవరు వేశారో విచారించి చర్యలు తీసుకోవాలన్నారు.

కార్మికులు సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించడం చేత కాని ఎమ్మెల్యే , సమ్మె శిబిరాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా సిపిఎం, సిపిఐ చేస్తున్న అనేక పోరాటాలలో పాలు పంచుకున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రస్తుతం అదే కమ్యూనిస్టులపై చౌకబారు విమర్శలు చేయడం సరి కాదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయమని కార్మికులు అంగన్వాడీలు, సమగ్ర శిక్షా ఉద్యోగులు పోరాటాలు చేస్తున్నారని హామీలు విస్మరించి సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కమ్యూనిస్టులపై విమర్శలు చేయటం తగదన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఉన్న 20 డిమాండ్లపై వినతిపత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఆ దిశగా ఆలో చించడం లేదన్నారు. సీట్ల పంపకంపై ఉన్న శ్రద్ధ అంగన్వాడీ, మున్సిపల్ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రికి లేదని విమర్శించారు. కమ్యూనిస్టులను , ప్రజా ఉద్యమాలను అవమానిస్తే' ఘోరమైన ఓటమి చవి చూడాల్సి వస్తుందని నేతలు హెచ్చరించారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వరుసగా ఏపూరి గోపాలరావు ,ఉలవలపూడి రాము వెంకట్ తదితరులు మాట్లాడారు. టిడిపికి కమ్యూనిస్టులు అమ్ముడుపోయారని ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శన మన్నారు.





తెనాలిలో ట్రాక్టర్‌ను అడ్డుకుంటున్న కార్మికులు



తాడేపల్లి శిబిరం వద్ద మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు

పోటీ కార్మికులకు ప్రతిఘటన

- 9వ రోజు కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె
- శిబిరాలను సందర్శించి పలు పార్టీలు, సంఘాల మద్దతు





మంగళగిరి శిబిరంలో మాట్లాడుతున్న ఎం.రవి... కాజా గ్రామంలోని శిబిరంలో రాత్రివేళ నిద్రిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-తెనాలి

మున్సిపల్ కార్మికుల సమ్మె బుధవారం తొమ్మిదో రోజుకు చేరింది. చెత్త సేకరణ పనులకు ప్రైవేటు కార్మికులను అధికారులు పురమాయించటంతో వారిని ఔట్ సోర్సింగ్ కార్మికులు అడ్డుకున్నారు. చెత్త ట్రాక్టర్లను కదలనీయకుండా అడ్డుగా కూర్చోవడంతో స్వల్ప వాగ్వివాదం జరిగింది. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రైవేటు వర్కర్లను ప్రోత్సహిస్తూ కార్మికులను ప్రభుత్వం రెచ్చగొడుతోందని మండిపడ్డారు. సమస్యలను పరిష్కరించేంత వరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టంచేశారు. సిపిఎం నాయకులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల ఆందోళనను అణచివేసే కుట్రలు ప్రభుత్వం మానుకోవాలన్నారు. కార్మిక సంఘ నాయకులతో చర్చలు జరిపి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్‌వలి, ఎం.పద్మ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తమ న్యాయమైన డిమాండ్ల కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు కోరారు. తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభు త్వం గతంలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారని చెప్పారు. పట్టణాల్లో, గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా తయారైతే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ ఎమ్‌టిఎంసి కార్పొ రేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు రెండు రకాల జీతాలు చెల్లిస్తున్నారని, చేస్తున్న పని ఒక్కటే అయినప్పుడు కార్మికులు అందరికీ ఒకే వేతనం ఇవ్వాలని కోరారు. విలీన గ్రామాల కార్మికులకు మరీ తక్కువ వేతనం ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేశ్వర్లు, కె.కరుణాకర రావు, పి.కృష్ణ, డి.విజయ బాబు, కె.బాబూ రావు, వేణు, మేరి, వెంగ మ్మ, నాగమణి, ఎఐటియుసి నాయకులు ఎం.రామారావు, కె.వెంకటయ్య పాల్గొన్నారు.

విలీన గ్రామాల కార్మికులు అదే జీతం ఇవ్వాలి

ఎమ్‌టిఎంసి పరిధిలోని విలీన గ్రామాల కార్మికులకు ప్రస్తుతం మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న జీతాలు, ఒహెచ్ఎ ఇవ్వాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి కోరారు. ఆ మేరకు పురపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మికి బుధవారం అర్జీ అందజేశారు. 21 గ్రామాలను కార్పొరేషన్‌లో కలిపినట్లు ప్రకటించిన ప్రభుత్వం జీతాల వ్యత్యాసం మాత్రం కొనసాగుతోందని చెప్పారు. 107 మంది విలీన గ్రామాల కార్మికులకు సంబంధించిన ఫైల్ ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని, మరో 15 విలీన గ్రామాల కార్మికులు 506 మంది ఉన్నారని వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లు నెలకు రూ.15 వేలు జీతంతో పాటు ఒహెచ్ఎ రూ.6 వేలు చెల్లించాలని కోరారు.

ప్రజాశక్తి-మంగళగిరి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి తొమ్మిదో రోజు చేరింది. కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.రవి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, రైతు సంఘం నాయకులు ఎం.పకీరయ్య, యూనియన్ నాయకులు వై.శివనాగేశ్వరావు, ఎం.నాగార్జున, ఎస్.శాంతి, కె.ఏసు, వి.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, మేరీ, అంజి పాల్గొన్నారు. ఎఐటియుసి, జెఎసి ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీ నిర్వహించారు. నాయకులు ఎ.ప్రభాకర్, జి.దుర్గారావు, పి.నాగేశ్వరావు, ఎన్.బ్రహ్మేశ్వరరావు, సుకన్య, లక్ష్మి, మరియమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో భాగంగా మండలంలోని కాజాలో కార్మికులు రిలే దీక్షలను కొనసాగిస్తున్నారు. చలి తీవ్రత పెరిగినా టెంట్‌లోనే నిద్రిస్తున్నారు. నాయకులు బి.కోటేశ్వరి, మాధవరెడ్డి, సత్యమారెడ్డి, రామయ్య, డి.శ్రీనివాసరావు, నాగేంద్రబాబు, బుజ్జీ, వెంకట్, క్రాంతి, రమణ, పార్వతి పాల్గొన్నారు.



వర్సిటీలో ఈ-ఆటో రిక్షా ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నూతనంగా కొలుగోలు చేసిన ఈ- ఆటో రిక్షాను బుధవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ప్రారంభించారు. పూర్తి బ్యాటరీతో నడిచే ఈ వాహనం ద్వారా గార్బేజ్ క్లీనింగ్ చేసేందుకు దీన్ని ఏర్పాటు చేశారు. సుమారు రూ.2 లక్షలతో కొనుగోలు చేసిన ఈ వాహనం ద్వారా వేగవంతంగా పనులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో రెక్టర్ ప్రొఫెసర్ పి వర ప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఓయస్ డి ప్రొఫెసర్ కే.సునీత, ఇంజినీర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణమండపం నిర్మాణాన్ని పూర్తి చేయాలని వినతి

ప్రజాశక్తి-మంగళగిరి

తాడేపల్లి పట్టణం 17వ వార్డులోని సర్వే నంబర్ 203బి రజక దోబీఖానా స్థలంలో రూ.కోటి 20 లక్షలతో మూడున్నరేళ్ల కిందట నిర్మాణం ప్రారంభించిన చిట్యాల ఐలమ్మ రజక కళ్యాణ మండపం పనులను సత్వరమే పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ వి.నిర్మల కుమార్‌కు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి బి.సుబ్బారావు, జిల్లా అపార్ట్మెంట్ వాచ్మెన్ - కం ఇస్త్రీదారుల సంఘం ప్రధాన కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు, రజక వత్తిదారుల సంఘం నాయకులు యు.పార్థసారథి బుధవారం వినతి పత్రం అందజేశారు. కమిషనర్



స్పందిస్తూ పనుల్లో జాప్యంపై అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చిస్తామని, పనులను తానే తానే పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. భవనం శ్లాబు మాత్రమే వేశారని, లోపల గదుల నిర్మాణం, ఫ్లోరింగ్, టైల్స్, ప్రహరీ, ఇతర నిర్మాణ పనులతోపాటు నీరు, డ్రెయినేజీ, విద్యుత్, డోర్లు, కిటికీలు, కిచెన్ షెడ్ నిర్మాణమూ వెంటనే పూర్తి చేయాలని నాయకులు కోరారు.

వర్సిటీని సందర్శించిన మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున వర్సిటీని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ బుధవారం సందర్శించారు. వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రికి వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వివరించారు. వర్సిటీ పూరోభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో సిడిసి డిన్ ప్రొఫెసర్ కె .మధుబాబు, సిడిఈ డైరెక్టర్ డాక్టర్. బట్టు నాగరాజు, పీజీ పరీక్షల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎల్ .ఉదయ్ కుమార్, అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ పాల్గొన్నారు.

సిఐటియు నాయకుల నిర్బంధం

ప్రజాశక్తి - తెనాలి రూరల్

కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ఆందోళన నేపథ్యంలో సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తుగా నిర్బంధించారు. తెనాలి త్రీటౌన్ పోలీస్‌స్టేషన్లో సిఐటియు నాయకులు హుస్సేన్‌వలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తెనాలి పట్టణ అధ్యక్షులు ఎం.పద్మ, కార్మికుడు ఎ.రామకృష్ణను నిర్బంధించారు.

అంగన్‌వాడీలు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక నల్లచెరువులో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు మాట్లాడుతూ లక్షల మంది స్కీమ్ వర్కర్లు, కార్మికులు లక్షల మంది తమ న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించటం తగదన్నారు. చాలీచాలని జీతాలతో ప్రభుత్వ సేవలు అందిస్తున్న వీరి సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె.నాగేశ్వరరావు, సిహెచ్.రాజశేఖర్, భారత్ బచావో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.సమత, బి.కోటేశ్వరరావు, పాగళ్ల ప్రకాష్ పాల్గొన్నారు.



యునెస్కో క్లబ్ పురస్కారం అందుకున్న వేజళ్ల

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన విశ్రాంత హెచ్‌ఎం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజెండ్ల ఉమామహేశ్వర్‌ను గుంటూరుకు చెందిన యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు వారు సేవా పురస్కార్‌తో సత్కరించారు. వివిధ రంగాల్లో సేవలందించిన వారిని యునెస్కో క్లబ్ సేవ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో విద్యారంగంలో విశేష సేవలందించిన ఉమామహేశ్వర్‌ను సేవా పురస్కారం వరించింది. ఈ సందర్భంగా గుంటూరు కన్నా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉమామహేశ్వర్‌ను క్లబ్ బృందం సత్కరించింది. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఆర్.పరమేశ్వరరావు, కన్నా మాస్టారు, మిలీనియం మహిళా క్లబ్ అధ్యక్షులు ఎం.భానుమతి పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు : పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం కమిషనర్ నగరంలోని వివిధ డివిజన్లలో పర్యటించి ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. సమ్మెలో లేని కార్మికులను అన్ని డివిజన్లకు కేటాయించాలని, వెహికిల్ షెడ్‌లోని డ్రైవర్లు ప్రదానంగా చెత్త పోగుపడే ప్రాంతాల్లో డంపర్ బిన్ల వద్ద వ్యర్థాలను తరలించేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కార్మిక సంఘ నాయకులు కూడా కార్మికులను బలవంతంగా సమ్మెలోకి తీసుకెళ్లవద్దని, విధుల్లో ఉండే కార్మికులను అడ్డుకోవద్దని కోరారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయొద్దని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇంటి వద్దకు చెత్త సేకరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఇ సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ మధుసూదన్ పాల్గొన్నారు.



వైద్యశాలకు ఇన్వర్టర్ వితరణ

ప్రజాశక్తి-అచ్చంపేట

స్నేహ హస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అచ్చంపేటలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల కి కాన్పులు వార్డుకి22 వేల రూపాయల విలువచేసే ఇన్వర్టర్,బ్యాటరిని అందజేశారు. అచ్చంపేట ఇన్‌ఛార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె .వీరరాజు చేతుల మీదుగా ప్రభుత్వ వైద్యశాల డాక్టరు వి.రాంబాబు నాయక్ , డాక్టం సిహెచ్ స్రవంతి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ స్నేహహస్తాలు ఫౌండేషన్ వారు పేదలకు సహాయంతో పాటు సమాజ శ్రేయస్సు పట్ల కూడా ఔదార్యం తో ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, స్నేహ హస్తాలు కో ఆర్డినేటర్ తాయి కరిముల్లా, బాబు పాల్గొన్నారు.



అనాథ పిల్లలు, వృద్ధుల మధ్య కేక్ కట్ చేస్తున్న తోట నర్సయ్య

తోట నరసయ్య పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-రాజుపాలెం

రాజుపాలెం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాధ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో బుధవారం ఆయన కేక్ కట్ చేశారు. చిన్నారులకు, వృద్ధులకు ఆయన చేతుల మీదుగా అల్పాహారాన్ని అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు,అభిమాలు ఆధ్వర్యంలో ఆయన పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ గరికపాటి శంకరరావు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు, కొండమోడు జనసేన పార్టీ నాయకులు శ్రీను, బాషా, కంభంపాటి వరప్రసాద్, ఏపూరి లక్ష్మయ్య, తరుణ్, నారపశెట్టి కోటేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు



మండలంలోని జగ్గాపురం, జాలాది గ్రామాల్లోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు బుధవారం అవగాహన కల్పించారు. 104,105,106, 107 పోలింగ్ కేంద్రాల్లో ఇవిఎం, వివిప్యాట్‌ల ద్వారా ఓటింగ్ నిర్వహించు విధా నము, అవి పనిచేయు విధానము గురించి చెప్పారు. కార్య క్రమంలో తహశీల్దార్ కార్యాలయము నుండి సీనియర్ సహాయకులు మోసెస్, జాలాది, జగ్గాపురం గ్రామ పంచా యతి కార్యదర్శి, జాలాది విఆర్ఓ కె.ఎ.చారి, బిఎల్‌వోలు వీరశంకర్, కమలాకర్, బుల్లెమ్మాయి పాల్గొన్నారు.

ఇసుక దోపిడీయే అభివృద్ధి : టిడిపి

ప్రజాశక్తి-పెదకూరపాడు

నియోజకవర్గంలో ఇసుక దోపిడీయే చేయడమే అభివృద్ధిగా మార్చిందని వైసీపీ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శలు చేశారు. మండలంలోని పొడపాడులో బుధవారం 'మన ఇంటికి మన కొమ్మాలపాటి' పేరుతో ప్రచారం చేపట్టారు.

పేదల చెంతకే ప్రభుత్వ వైద్యం : మంత్రి రాంబాబు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

పేదల చెంతకే ప్రభుత్వం వైద్యం అందించేలా ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి అంబటిరాంబాబు అన్నారు . బుధవారం ఆయన పట్టణంలో1వ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న వైద్యశిబిర ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ ఏదోక అనారోగ్య సమస్య దాగి ఉంటుందని అయితే వైద్య పరీక్షలు నిర్వహిస్తే లోపల ఉన్న రోగాలు బయట పడతాయన్నారు. మరి కొందరిలో వంశ పార్యాం పరంగా వచ్చే రోగాలు కూడా వైద్య పరీక్షల ద్వారా గుర్తించటం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వమే



ప్రారంభం సభలో మాట్లాడుతున్న మంత్రి రాంబాబు

వైద్యులను ప్రతి ఇంటికి పంపి వైద్యపరీక్షలు నిర్వహిస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రత్యేక వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి, వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ వైద్య శిబిరాల ద్వారా రోగులకు వారి ఇళ్ల వద్దే మెరుగైన వైద్యం అందిస్తారని అన్నారు. ఈ వైద్య సదుపాయాలను ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని కోరారు కోరారు.

కోల్డ్ స్టోరేజ్ ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం మండలం వేల్పూరులో నూతనంగా నిర్మించిన శావల్యాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం లిమిటెడ్ సుమారు రూ.6 కోట్ల 65 లక్షలతో నిర్మించిన వేల్పూరు గ్రామ శీతల గిడ్డంగి కేంద్రం (కోల్డ్ స్టోరేజ్) ను బుధవారం వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. బ ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయులు, ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మానాయుడు, నంబూరు శంకరరావు, జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, అప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఈ కోల్డ్ స్టోరేజ్ ను నూతన టెక్నాలజీని వినియోగించడం ద్వారా



కోల్డ్ స్టోరేజీను ప్రారంభిస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి, చిత్రంలో ఎంపి, ఎమ్మెల్యేలు

రైతులకు ఎంతో మేలని అన్నారు. రాష్ట్రం లోనే అధిక గోదాములు నిర్మించటంలో వినుకొండ 3వ స్థానం లో ఉందని ప్రశంసించారు. రైతుల కోసం ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు నిర్మించి, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు.



సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ

ఓటర్ల జాబితా నివేదికను సిద్ధం చేయాలి

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

ఎలక్షన్ కమిషన్ కు ఎన్నికల ఓటర్ల జాబితా నివేదికను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. జిల్లా ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, నరసరావుపేట,గురజాల,సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లతో కలెక్టరేట్ లో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు. జిల్లాకు కేటాయించిన అన్ని పనులు పూర్తి చేయాలని, ఎన్నికలకు సంబంధించి నివేదికలను, ఈవీఎంలు, వివి ప్యాట్లను, బస్సులను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పనులను పూర్తి చేసి ఎన్నికల నియమావళి ప్రకారం ఓటర్ల జాబితాను సన్నద్ధం చేయాలని అన్నారు. సమావేశంలో పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వసంత బాబు, శ్రీరాములు, ఆర్డీవోలు, పలువురు జిల్లా ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - వినుకొండ

ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చిన సమస్యలు పరిష్కరించే వరకు మున్సిపల్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. బుధవారం నాడు ఏఐ టీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మి కులు సమ్మెలోకి దిగినట్లు చెప్పారు. వామపక్షాలు, ప్రజా సంఘాలు అంగన్వాడీల, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారి ఉద్యమాలకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు చెప్పారు. సమ్మె దీక్షా శిబిరంలో ఎఐటియుసి వినుకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి యు.రాము,ఆర్. వందనం,ఎ. పవన్ కుమార్, ఎస్.రాజు, పి.ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల నూతన కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సత్తెనపల్లి బ్రాంచి సర్వసభ్య సమావేశం సత్తెనపల్లి మండలం వెన్నా దేవి సమీపంలో వాసవి గార్డెన్స్ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సభాధ్యక్షులుగా మంచాల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు డివిజన్ లియాఫీ నాయకుల అధ్వర్యంలో అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా



మాట్లాడుతున్న ఆలిండియా లిఫియా సెక్రటరీ జనరల్ మార్కండేయులు

మంచాల రమేష్, కార్యదర్శి గా కన్నేకంటి రామబ్రహ్మ చారి,కోశాధికారి గా పసుమర్తి జగన్నాథంని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా లియాఫీ సెక్రెటరీ జనరల్ బి మార్కండేయులు ,డివిజన్ జనరల్ సెక్రెటరీ ఏ రవీందర్ రెడ్డి. వినుకొండ బ్రాంచ్ ప్రెసిడెంట్ . సిహెచ్ హరినాథ్ బాబు అసోసియేషన్ నాయకులు ఎల్ఐసి ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలోని (రాజధాని అమరావతి) భాగమైన ఉండవల్లికి చెందిన మానం కేశవ నారాయణ రెడ్డి ఉరఫ్ బోస్‌రెడ్డి తండ్రి సుబ్బారెడ్డికి రిజిష్టర్ భూమి దస్తావేజు ఉండవల్లి నుండి తాడేపల్లి వస్తుండగా పోయినది. సదరు భూమి తుళ్ళూరు మండలం, అబ్బురాజుపాలెం గ్రామానికి చెందినది. నెంబర్ 688/10-5-2006లో అమరావతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నా పేర రిజిష్టరు అయివున్నది. సదరు రిజిష్టరు భూమి ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాకు తెచ్చి ఇవ్వగలరు.

ఇట్లు
మానం కేశవ నారాయణరెడ్డి ఉరఫ్ బోస్‌రెడ్డి
సెల్ : 94408 34415.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.45/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.D.A.VARA PRASAD AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO:3. Mr. Bhuvanagiri Yedukondalu, S/o. B.Gurivi Setty, W/As. Senior Officer(Operations Dept.),Emp. No.CCCL 11249, Chettinad Cement Corporation (P) Ltd., Near Toll Gate, Dachepalli Road, Palnadu Dist. R/o. D.No. 10-512, B.C. Colony, Subbana Thota, Railway Station Road, Rentachintala Post & Mandal, Palnadu Dist.
OPPONENT NO:5. Mr.Bhukya Upendar, S/o. B. Linga, a/a. 33 Years, W/As. Manager (Rural Development), Emp. No. 28378, Union Bank of India, 75 Tyallur Post, Pedakurapadu Mandal, Palnadu Dist. R/o. D.No. 3-61, Indian Bank Road, Amaravathi Post & Mandal, Palnadu Dist.
OPPONENT NO.6. Mr. Matangi Kiran Kumar, S/o. m. Koteswar rao, a/a. 52 Years, Prop: M/s. Surakshita Packaged Drinking Water, Vykuntapuram Post, Amaravathi Mandal, Palnadu Dist. R/o. D.No3-77A, R/o. D.No.12-17-26/2, Vykuntapuram Post, Amaravathi Mandal, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent Nos.3,5 and 6 of you and 3 others for recovery of Rs.2,53,604/- (Rupees TWO LAKHS FIFTY THREE THOUSAND SIX HUNDRED AND FOUR ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent Nos.3,5 and 6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని జానపాడు రోడ్డులోని శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జంగా కృష్ణమూర్తి కార్యాలయంలో బుధవారం పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ ఫాతిమా, సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు ఈ స్థానంలో నిలబడ్డారంటే అందుకు కారణం సావిత్రిబాయి పూలే అని అన్నారు. మనువాదం అమల్లో ఉన్న రోజుల్లో మహిళలకు విద్యను అందించి వారి అభివద్ధికి దోహదం చేశారని తెలిపారు . సతీసహగమనాన్ని రూపు మాపటంలో ఆమె ముఖ్యపాత్ర పోషించారని గుర్తు చేశారు.



ప్రజాశక్తి - యడ్లపాడు

సావిత్రిబాయి పూలే జయంతిని స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్‌లో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆవిడ చేసిన



సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎంవి నాగరత్నం, ప్రధానోపాధ్యాయులు భారతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

బి సి టీచర్స్ ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం వద్ద గల మహాత్మ జ్యోతీ రావు ఫూలే, సావిత్రీ బాయి ఫూలే విగ్రహాలకు పూలదం డలు వేసి నివాళులర్పించారు. ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు, శారదా హైస్కూల్ పి డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పూలే దంపతుల కృషి, త్యాగాలే నేటి స్త్రీ విద్య

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి - పలుచోట్ల నివాళులు



గుంటూరు సుందరయ్య నగర్‌లో నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా విలేకర్లు

సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా పలుచోట్ల నివాళులర్పించారు. ఇందులో భాగంగా **మంగళగిరిలోని** నగరపాలక సంస్థ కార్యాలయంలో చిత్రపటానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి నియోజకవర్గం ఇన్చార్జ్ గంజి చిరంజీవి, కార్పొరేషన్ కమిషనర్ వి.నిర్మలా కుమార్, కార్పొరేషన్ అధికారులు పూలమాలలేసి నివాళులర్పించారు. పాత మంగళగిరి పొట్లాబత్తుని వెంకటేశ్వరరావు కళానిలయంలో మంగళగిరి సాహితీ కళావేదిక ద్వితీయ వార్షికోత్సవం మంగళగిరి సాహితీ కళా వేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ప్రముఖ వైద్యులు కెవిఎస్ సాయి ప్రసాద్ మాట్లాడారు. ఆర్.కృష్ణార్జునరావ్, జి.మధు, జి.సీతారామయ్య, ఎస్.నాగార్జున, ఎ.శ్రీనివాసరావు, ఎస్.భూపతి, ఎ.రత్నరావు, మహమ్మద్ యూసఫ్, జె.నాగమల్లేశ్వరరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు, కె.క్రాంతి పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి.మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు యు.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కె.స్వాతి గౌడ్, ఎ.శివాజీ, టి.కిరణ్, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు. **గుంటూరు** నగరం 41వ వార్డులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), కెవిపిఎస్, ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి షేక్.ఖాశిం.షహీద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఐద్వా నగర అధ్యక్షురాలు జి.రమణ పూలమాలలేసి నివాళులర్పించారు. ఆడపిల్లల చదువుల కోసం స్కూలు స్థాపించి మహిళా సాధికారత కోసం 150 ఏళ్ల క్రితమే పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు. ప్రజానాట్య మండలి నాయకులు జి.లూథర్‌పాల్ గేయాలపించారు. సుందరయ్య నగర్ కమిటీ సభ్యులు కె.ఆంజనేయులు, ఐద్వా స్థానిక కార్యదర్శి షేక్.ఖాజాబి, కె.నాగమల్లేశ్వరి, ఎ.సుకన్య పాల్గొన్నారు. గుంటూరు మార్కెట్ సెంటర్‌లో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బిసి సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షులు నిమ్మల శేషయ్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతరావు, నాయకులు కోలా అశోక్, టి.రమేష్, టి.శ్రీకాంత్ పాల్గొన్నారు. అరండల్‌పేటలోని బీమ్ భారత్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు



ఆత్మకూరు నిర్మల కాలేజీలో నివాళులు

పాగళ్ల ప్రకాష్ ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అంకం శ్యామ్, చేవూరి అంకయ్య, శకుంతల, బండ్ల కాంతారావు, సిహెచ్.మాధవి పాల్గొన్నారు. **తాడేపల్లి** జెడ్‌పి పాఠశాలలో చిత్రపటానికి హెచ్‌ఎం బి.తాతిరెడ్డి పూలమాలలేశారు. స్త్రీ విద్య కోసం పూలే దంపతులు చేసిన కృషిని వివరించారు. **చేబ్రోలు** మండలం నారాకోడూరు జెడ్‌పి పాఠశాలలో హెచ్‌ఎం ఏడుకొండలు అధ్యక్షతన జంయతి సభ నిర్వహించారు. హిందీ టీచర్ జి.మంగళగౌరీ సత్కరించారు. ఎం.వెంకటేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, చలపతిరావు పాల్గొన్నారు. **తెనాలి** పట్టణ వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి పోలేస్వర రావు నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.బాబూప్రసాద్ మాట్లాడారు. స్థానిక నాస్తిక సమాజం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాస్తిక సమాజం డివిజన్ కార్యదర్శి రావూరి శివకృష్ణ, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు అశోక్



తాడేపల్లి జెడ్‌పి పాఠశాలలో నివాళులర్పిస్తున్న తాతిరెడ్డి

మాట్లాడుతూ మాట్లాడారు. పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సుందర్రామయ్య, సుధాకర్, శ్రీను, సాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు. **మంగళగిరి రూరల్** మండలం ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. విద్యార్థులకు 'భారతదేశంలో మహిళా చైతన్య ప్రారంభ దశ' అనే ంశంపై చర్చా వేదిక, సావిత్రిబాయి పూలే గొప్పదనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజేతగా నిలిచిన బి.దివ్యశ్రీ తదితరులకు కళాశాల కరెస్పాండెంట్ సిస్టర్ బి.నిర్మల జ్యోతి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములరెడ్డి, సమన్వయకర్త ఆర్.నరసింహ నాయక్, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.నరేష్‌బాబు, అధ్యాపకులు, ప్రోగ్రామ్ స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ రితేష్ చంద్ర, వర్షా, దివ్యా, నిహారిక పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయనకేంద్రం, యు.జి.సి సౌజన్యంతో రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. భారతదేశంలో నిజమైన సమగ్ర అభివృద్ధి దిశగా : మహాత్మా జ్యోతిరావు పూలే భావజాలం- సామాజిక ఆచరణ యొక్క ఔచిత్యము అనే అంశంపై సదస్సు జరిగింది. సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వీసీ పి.రాజశేఖర్ మాట్లాడుతూ పూలే దంపతుల ఆశయాలను యువత ఆచరించాలని సూచించారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పీఠాధిపతి ప్రొఫెసర్ జి.వి. రమణ కీలకోపన్యాసం చేశారు. పూలే దంపతులు చేసిన త్యాగాఫలాలే ఈరోజు మహిళలందరికీ విద్యావకాశాలని చెప్పారు. అనంతరం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, ఇసి మెంబర్ కన్నా మాస్టారు, ప్రొఫెసర్ సౌదామిని మీనన్ మాట్లాడారు. రిజిస్ట్రార్ బి.కరుణ, ప్రిన్సిపాల్ సి.హెచ్. స్వరూపారాణి, ప్రొఫెసర్లు సునీత, బి.నాగరాజు, సెమినార్ ట్రెజరర్ కె.ధనలక్ష్మి, పాల్గొన్నారు.

రీ గెయిన్ హియరింగ్ అండ్ స్పీచ్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక గంగానమ్మపేటలో ఏర్పాటు చేసిన రి గైన్ అండ్ స్పీచ్ క్లినిక్‌ను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ బుధవారం ప్రారంభించారు. అరుదైన క్లినిక్ ను ఏర్పాటు చేయడం, చికిత్సతో పాటు హియరింగ్ ఎయిడ్స్ వంటివి అందుబాటులోకి తేవడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో మేలు

ప్రజాశక్తి - తెనాలి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలని జిల్లా ఉప వైద్యాధికారి ఇ.అన్నపూర్ణ అన్నారు. స్థానిక చినరావూరులోని సచివాలయంలో జగనన్న ఆరోగ్యసురక్ష రెండో విడత బుధవారం ప్రారంభమైంది. శిబిరంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.హెలెన్ నిర్మల, డాక్టర్ దివి కృష్ణకిషోర్, డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ వి.లిఖిత, డాక్టర్ టి.వినీల్ వైద్య సేవలందించారు. జనరల్ ఓపీ 62 మంది, గైనకాలజి 22 మంది, జనరల్ మెడిసిన్ 54 మంది, ఆప్తోమెట్రీషియన్ 25గా నమోదైంది. మందుల కిట్‌ను ఉప వైద్యాధికారి పంపిణీ చేశారు. కౌన్సిలర్ కె.యశోద, వైద్య సిబ్బంది జె.శ్యామ్, ఎ.బాలచంద్రమౌళి, డి.శ్రీనివాసరావు, ఎన్.లక్ష్మి, డి.విజయకుమారి, ప్రమీల, పుష్పలత పాల్గొన్నారు.



సచివాలయ అధికారులతో మాట్లాడుతున్న వేమారెడ్డి

సచివాలయాల సందర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎంటిఎంసి వైసిపి నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి బుధవారం పట్టణంలోని వివిధ సచివాలయాలను సందర్శించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లి బైపాస్‌రోడ్డు, క్రిష్టియన్‌పేట, నవోదయ కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ప్రత్యేక ఆహ్వానితులు జె.ప్రభాకరరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, గోగుల శ్రీను, జె.కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, యు.కల్యాణ్, ఆర్.ఎలీషా, బుగ్గయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

సెలూన్ కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ఐదుగురు నాయీబ్రాహ్మణులకు టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఐదు సెలూన్ కుర్చీలు బుధవారం



కుర్చీలు అందజేస్తున్న టిడిపి నాయకులు

అందజేశారు. వీటిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో కుర్చీలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి డి.దాసు, డి.సుందరరావుయాదవ్, ఎ.మురళీ, ఎం.పుల్లారెడ్డి, వెంకటేశ్వరరావు, భాస్కర్, నాగుల్‌మీరా, శ్రీను పాల్గొన్నారు.

'పరీక్షా పే చర్చా' కార్యక్రమానికి నమోదు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

పరీక్షా పే చర్చ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష ఎపిసి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులను పరీక్షాపే చర్చ కార్యక్రమానికి నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రితో నేరుగా మాట్లాడే అవకాశం దీని ద్వారా కలుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు అందరూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నమోదు చేయించాలని కోరారు. కార్యక్రమంలో ఉర్దూ పాఠశాలలో ఉప తనిఖీ అధికారి ఎం.డి. ఖాసీం, హెచ్‌ఎం బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-తెనాలి

ప్రజాశక్తి 2024 కేలండర్‌ను సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎవో బి.వెంకట స్వామి సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పాటు ప్రజాశక్తి సిబ్బంది జి.ప్రభాకరరావు, ఎం.రవికుమార్, ఎ.శ్యామ్ సాగర్ పాల్గొన్నారు. పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో కేలండర్‌ను తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ ఆవిష్కరించారు.



నాగేశ్వరరావుకు పడాల రామారావు స్మారక పురస్కారం

ప్రజాశక్తి-తెనాలి

స్వాతంత్ర్య సమర యోధుడు, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు స్మారక పురస్కారానికి పట్టణానికి చెందిన కవి ఆళ్ల నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, తూర్పు గోదావరి జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు పడాలి వీరభద్రరావు, డాక్టర్ బి.హెచ్.వి రమాదేవి పంపిన ఆహ్వానాన్ని బుధవారం అందుకున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 6న రాజమహేంద్ర వరంలోని ఎస్‌కెటివి డిగ్రీ కాలేజీలో జరిగే పడాల రామారావు శత జయంతి ఉత్సవాల్లో పురస్కారం అందుకోనున్నట్లు తెలిపారు. నాగేశ్వరరావును అభ్యుదయ రచయితల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు, ఎంవి రఘునాథరావు, సాహితీ ప్రియులు అభినందించారు.

మృత్యుంజయరావుకు పురస్కారం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన తెనాలి రామకృష్ణ అకాడమీ జీవిత సాఫల్య పురస్కారాన్ని మొవ్వ ఎడ్యుకేషనల్ ఎంకరేజ్మెంట్ ట్రస్ట్ (మీట్) వ్యవస్థాపక అధ్యక్షులు మొవ్వ మృత్యుంజయరావుకు అందించనున్నట్లు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు బుధవారం తెలిపారు. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఈ నెల 7న ఉదయం 10 గంటలకు పురస్కార ప్రదానోత్సవం జరుగుతుందని, ముఖ్యఅతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పాల్గొంటారని తెలిపారు.

జగనన్న విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

మండలంలోని మాచవరం జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు ందు జగనన్న విద్యాజ్యోతి పథకం కింద పుస్తకాలను బుధవారం అందించారు. ఎంపిపి బి.పద్మలీల, జెడ్‌పిటిసి కె.రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ సహకారాన్ని ఉపయోగించుకుని ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.సుమతి, సర్పంచ్ ఎం.సునీత పాల్గొన్నారు.





పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

6, 7 తేదీల్లో చలపతిలో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో ఈనెల 6, 7 తేదీల్లో సిఐఇటి-ఐసిఇటిసిఎస్ఇ-2కె 24 పేరుతో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్ కుమార్ తెలిపారు. కాన్ఫరెన్స్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ డాక్టర్ యం.చంద్రశేఖర్, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ ఎ.బాలాజీ మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్లౌడ్ కంప్యూటింగ్ తదితర అంశాలపై పరిశోధనా వ్యాసాలు సమర్పిస్తారని చెప్పారు.

జొన్నలగడ్డలో విద్యాజ్యోతి పుస్తకాలు అందచేత

ప్రజాశక్తి-గుంటూరు



గుంటూరు రూరల్, జొన్నల గడ్డ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో బుధవారం పదో తరగతి విద్యార్థుల కోసం జిల్లా పరిషత్ రూపొందించిన జగనన్న విద్యాజ్యోతి పుస్తకాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో గుంటూరు జెడ్పీటిసి, మండల వైసిపి అధ్యక్షులు తుమ్మల సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందచేశారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతోపాటు, జెడ్పీ అందించే స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకొని మంచి మార్కులు సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ మబ్బు శిరీష సుధాకర్, మాజీ వైస్ సర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్లు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జెసికి సమస్యలు వివరిస్తున్న నేతలు దీప్తి మనోజ తదితరులు



గుంటూరులో అంగన్వాడీల నినాదం

నిర్బంధాన్ని అధిగమించి పోరు నినాదం



గుంటూరు కలెక్టరేట్ గేటు వద్ద బారీకేడ్లు



తనిఖీలు చేస్తున్న పోలీసులు



అడ్డుకుంటున్న పోలీసులు



మాట్లాడుతున్న దయా రమాదేవి



నరసరావుపేటలో మాట్లాడుతున్న ముజఫర్ అహ్మద్

స్ఫూర్తిదాయకురాలు సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి-గుంటూరు

దురాచారాలకు వ్యతిరేకంగా మహారాష్ట్రలో భర్త సహకారంతో చదువుకొని బాలికలు, మహిళలకు వితంతువులకు 50కి పైగా పాఠశాలలు ఏర్పాటు చేసి, ఆధునిక భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తి గడించిన స్ఫూర్తి దాయకురాలు సావిత్రిబాయి పూలే అని యునెస్కో క్లబ్స్ ఇంటర్నేషనల్ దక్షిణ భారత ప్రాంతీయ కోఆర్డినేటర్ రామనాథం పరమేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక రైలు పేటలోని కన్నా హైస్కూల్లో యునెస్కో క్లబ్స్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కన్న స్కూల్ డైరెక్టర్ కన్న మాస్టారు ప్రసంగించారు. అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ అసిస్టెంట్ సూపర్డెంట్ సూపరింటెంట్ కౌతరపు రాజేశ్వరి, హైకోర్టు న్యాయవాది వై లక్ష్మీ శైలజ, క్యూరియస్ మైండ్స్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ షరీఫ్, యునెస్కో మిలియన్ మిలీనియం మహిళా క్లబ్ అధ్యక్షురాలు ముమ్మినేని భానుమతి, డాక్టర్ దాసరి ఝాన్సీ లక్ష్మి, ఉపాధ్యాయురాలు ఎవికె సుజాతను సత్కరించారు.



సత్కారం అందుకున్న వారితో రామనాథం, కన్న మాస్టారు

డీఎస్సీ అడిగితే అరెస్టులు సరికాదు : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు

మెగా డిఎస్సీ విడుదల చేయాలని విజయవాడలో విద్యా శాఖ మంత్రి బొత్ససత్యనారాయణ కార్యాలయం వరకు శాంతియుతంగా ర్యాలీగా వెళుతున్న నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం సరికాదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కృష్ణకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం ఒక్క డిఎస్సి కూడా ఇవ్వకపోగా, ఉన్న పోస్టులను కుదిస్తుందన్నారు. దాదాపు 25వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, లక్షల మంది అభ్యర్థులు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని అన్నారు. తక్షణమే మెగా డిఎస్సి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా కళల కోసం ప్రాణమిచ్చిన హస్మీ



ప్రజాశక్తి-సత్తెనపల్లి

కళ కళ కోసం కాదు.. ప్రజల కోసం ప్రగతి కోసం అంటూ తను రూపొందించిన వీధి నాటక ప్రక్రియ ద్వారా సమాజాన్ని జాగృతం చేసిన గొప్ప మానవతావాది సఫ్దర్ హస్మి అని సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్ అన్నారు. హస్మి 35వ వర్ధంతిని సభ స్థానిక పుతుంబాక భవన్లో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పొట్టి సూర్యప్రకాశరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. హస్మి చిత్రపటానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు డి.నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మహేష్ మాట్లాడుతూ ఆనాడు పాలకవర్గాలు సమాజాన్ని దోపిడీ చేస్తున్న వైనాన్ని, దుర్మార్గాలను సఫ్దర్ హస్మి తన విధినాటిక ప్రక్రియ ద్వారా ప్రజానీకానికి కళ్లకు కట్టినట్టు చూపించారని అన్నారు. ఇది తట్టుకోలేని ఆనాటి పాలకవర్గాలు సఫ్దర్ హస్మి ఢిల్లీ నడివీధుల్లో వీధి నాటిక ఆడుతుండగా కాల్చి చంపారని తెలిపారు. అయినా ఆ వీధి నాటక ప్రక్రియ అంతటితో ఆగలేదని, ఈనాటి పాలకవర్గాలు చేస్తున్న కుట్ర కుతంత్రాలను, దోపిడీ విధానాలను ప్రజానాట్యమండలి కళాకారులు బట్టబయలు చేస్తూ ప్రజానీకాన్ని చైతన్య పరుస్తోందని అన్నారు. సఫ్దర్ హస్మి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో గణేష్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేయాలి

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు - 15వ రోజుకు సమ్మె



నరసరావుపేటలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

సమస్యల పరిష్కారం కోరుతూ సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నాచౌక్‌లో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 15వ రోజుకు చేరుకుంది. శిబిరాన్ని ఎమ్మెల్సీ లక్ష్మణరావు సందర్శించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో సమగ్ర శిక్షలకు అనేక హామీలు ఇచ్చిన జగన్ మోహన్‌రెడ్డి పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. సమగ్ర శిక్షలో 13 విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పని ప్రాధాన్యత ఎక్కువగా ఉందని, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే సమగ్ర శిక్షా ఉద్యోగుల పోరాటానికి ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని, ప్రభుత్వం స్పందించకపోతే పోరాటానికి అన్ని ప్రజా సంఘాలు మద్దతుతో పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారధి సంఘీ భావం తెలపగా ఉద్యోగులు కె.సుబ్బారావు, అంజిరెడ్డి, పి.సాంబశివరావు, పి.రామకృష్ణ, జి.లాజర్, బి.మల్లికార్జున, వై.సుబ్బాయమ్మ, మమత, అంజమ్మ, కవిత, రజిని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు ఆర్‌డిఒ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందచేశారు. పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించేదాక సమ్మె కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో జెఎసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, అబ్దుల్ రెహమాన్, మహిళా కార్యదర్శులు శివపార్వతి, శ్రీదేవి,రాధా, కోశాధికారి యం. గంగయ్య, కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



గుంటూరులో వినతిపత్రం ఇస్తున్న నాయకులు